MANASU FOUNDATION - e Chitrapuri
PM DRF: 1212/013
TITLE: Adivaram vaartha 1999 Feb-7



"అత్యాచారమా...దీని బొందా. ఇది పెద్ద భూలోక రంభ అని..." నా కళ్ళలోకి చూస్తూ ఇన్స్‌పెక్టర్ నసిగారు.

"మీ విలేకరులు ఎప్పుడూ ఇంతే ... ఎంతసేపూ కంపు గెలికి వాసన చూస్తూ ఉంటారు. కేసు వచ్చీరాక ముందే రాబందుల్లా వచ్చి సవాలక్ష ప్రశ్నలతో మమ్మల్ని

# అత్యాచారం

పొడుచుకుతింటుంటారు". అంతలోనే మళ్ళీ తోక తొక్కిన త్రాచులా లేచాడు కస్సుమంటూ...!

తనకిబ్బందికరమైన వార్త పత్రికలో వస్తుందంటే ఇలా ఎగిరిపడటం ఇన్స్‌పెక్టర్‌కు కొత్తేమీకాదు. మేకలపల్లి సంఘటన పత్రికల్లో వస్తుందని ఊహించే ఇన్స్‌పెక్టర్ ఇలా దాడి చేస్తున్నాడని నా కర్థమైంది.

"అంటే మీ ఉద్దేశ్యం..."

అయినా అడిగాను.


"అదికాదు బ్రదర్. పల్లెల్లో కక్షలూ... ముఠారాజకీయాలు మామూలే కదా! ఇవి మీకు తెలియనివా? ఏదో పొలం తగాదాలో ఈ లంజముండ ఆ శంకరరెడ్డితో పెట్టుకుంది. లక్షలు విలువైన ఆ భూమి దీని ముత్తాత సంపాదించాడా? ఆ శంకరరెడ్డి...అదే ఆయన మనుషులు దీంతో చిన్న గొడవ పడ్డారట...! దానికే ఏదో కొంపలు మునిగినట్లుగా పరిగెత్తుకొచ్చింది. దీన్ని చెరిచారంట...దీని పొలం నాశనం చేశారంట...మళ్ళీ ఒక తప్పుడు కంప్లైంటు...!" మీసాలు దువ్వుకుంటూ కాజువల్‌గా చెప్పాడు ఇన్స్‌పెక్టర్.

ఇన్స్‌పెక్టర్ గదిలో ఒక మూల ఒదిగి మోకాళ్ళపై తలపెట్టుకుని వెక్కివెక్కి ఏడుస్తున్న ఓ గ్రామీణ మహిళ పక్కనే ఓ వృద్ధురాలు. స్టేషన్లోకి రాకముందు టీస్టాల్ మస్తాన్ చెప్పినదానికీ... స్టేషన్లోని దృశ్యానికీ సరిగ్గా అతికినట్లుగానే ఉంది. పోలీస్‌స్టేషన్‌లో జరిగే అనేక విషయాలు ముందుగా ఎదురుగా ఉన్న టీస్టాల్‌లోనే తెలుస్తూ ఉంటాయి నాకు.

"బాగా రేప్ చేసింద్రంట సార్, పాపం ఎవరో ఆడకూతురు...మేకలపల్లె శంకరరెడ్డి, ఆయన మనుషులు ఆమెను చెరిచిందేకాక, పాపం ఉల్లిపైరు కూడా సెడగొట్టింద్రంట... కనుక్కోండి సార్...పొద్దన్నే పెద్దక్షరాల్తో పేపర్లో పడాల!" మస్తాన్ చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి.

"కేసు పెట్టకుండా 'రాజకీయం' సేచ్చాండరు సార్. డాక్టర్లు అవయవ పరీక్షలు చేస్తారని, కోర్టుల్లో అడ్డపెశ్నలు ఏచ్చురని ఆమెను భయపెట్టి తెల్ల కాగితంపై ఏలి ముద్దర్లు కూడా ఏయిచ్చుకున్నేరంట సార్" మస్తాన్ చెప్పిన లోతు విషయాలు కూడా గుర్తుకు రావడం జరుగుతున్న తతంగానికి, ఇన్స్‌పెక్టర్ వైఖరికి, సరైన అర్థం దొరికింది. మండల కేంద్రంలో విలేకరులంటే ఏమి చేయగలరు...ఏమి రాయగలరు? అనే చిన్నచూపు పోలీసు అధికారులు కలిగి ఉండటం కొత్తేమీ కాదు...బాగా రాసేవారిపై తప్పుడు కేసులు పెట్టడం, రాజకీయ నాయకులను, సంఘవ్యతిరేక శక్తులను వారిపై రెచ్చగొట్టడం కూడా జరుగుతూ ఉంటాయి.

> తనకిబ్బందికరమైన వార్త పత్రికలో వస్తుందంటే ఇలా ఎగిరిపడటం ఇన్స్‌పెక్టర్‌కు కొత్తేమీకాదు. మేకలపల్లి సంఘటన పత్రికల్లో వస్తుందని ఊహించే ఇన్స్‌పెక్టర్ ఇలా దాడి చేస్తున్నాడని నా కర్థమైంది.



"ఏం బ్రదర్ మేకలపల్లె సంఘటన వివరాలు కావాలంటే రాసుకోండి"..."మేకలపల్లెకు చెందిన మల్లమ్మ అనే మహిళపై శంకరరెడ్డి, ఆయన అనుచరులు పొలం దగ్గర దురుసుగా ప్రవర్తించి ఆమెపై చేయి చేసుకున్నారు"

మేకలపల్లె మండల ఎస్.ఐ. చేత ఎఫ్.ఐ.ఆర్ తెప్పించి, క్లుప్తంగా, గుప్తంగా విషయాన్ని చెప్పి...గది లోంచి బయటికి వెళ్ళేందుకు లేచాడు ఇన్స్‌పెక్టర్.

## తవ్వా ఓబుల్ రెడ్డి

ఇన్స్‌పెక్టర్ వెంట బయటికి నేనూ నడిచాను.

"రేయ్...లోపలుండే ఆడోళ్ళను బస్టాండుకు తీసుకెళ్ళి మేకలపల్లె క్రాస్ మీదుగా వెళ్ళే బస్ ఎక్కించిరా..." స్టేషన్లో పనిమనిషిలా ఉండే ఓబన్నకు చెప్పాడు ఇన్స్‌పెక్టర్ . తర్వాత జీపు ఎక్కి వెళ్ళిపోయాడు.

శంకరరెడ్డి తెచ్చిన రాజకీయ వత్తిడివల్లే ఇన్స్‌పెక్టర్ వైఖరి అలా ఉన్నట్లు స్పష్టమైంది. మామూలుగా నవ్వుతూ మాట్లాడే ఇన్స్‌పెక్టర్, ఇప్పుడు ముఖం మాడ్చుకుని కనీసం వెళ్తున్నట్లుగా కూడా చెప్పకుండా వెళ్ళిపోవడంతో సంఘటన తీవ్రత తెలియవచ్చింది. ఈ కేసు తీవ్రతను తగ్గించడానికి పోలీసులకు మహిళల్లో 'సహజంగా' ఉండే సిగ్గూ, బిడియాలు 'బాగా' ఉపయోగపడ్డాయి. ఇన్స్‌పెక్టర్‌తో మాట్లాడుతున్నప్పుడు బాధితురాలిపట్ల సానుభూతిని వ్యక్తం చేసినప్పటికీ ఆమె తలెత్తి చూసేందుకు కూడా సాహసించకపోవడం నాలో అనేక అనుమానాలకు తావిచ్చింది. విలేకరులకు తెలిస్తే పత్రికల్లో వేసి మరింత పరువు తీస్తారనే 'బూచి'ని ఉపయోగించి పోలీసులు ఇలాంటి సందర్భాల్లో బాధితులను తమ కనుసన్నల్లో ఉంచుకోవడం తరచూ జరుగుతూ ఉండేదే!

ఆ సాయంత్రం మళ్ళీ స్టేషనల్లో ఇన్స్‌పెక్టర్‌ను కలిశాను. అదే వైఖరి.. ఆరోజు రాత్రి ఏదో యాంత్రికంగా...స్తబ్దతతో గడిచింది. బహుశా మరుసటి రోజు నా ప్రయత్నానికి అది సంకేత

మేమో!

***

కనుమలో...మేకలపల్లె క్రాస్‌వద్ద బస్సు దిగాను. సుమారు నాలుగు కిలో మీటర్లదూరంలో అస్పష్టంగా కనిపిస్తున్న ఆ పల్లెకేసి నడక ప్రారంభించాను. గంట తర్వాత ఊరి గౌన్లోకి ప్రవేశించాను. పెద్ద ఊరేమి కాదు.

పేరుకు తగినట్లుగా ఊరంతా 'సింగి'వాసన. ఇంటింటికీ మేకల దొడ్లు...ఇళ్ళ ఆవరణాల్లో పెంటికలు...రొచ్చు మరకలు...ఒకటో రెండో మిద్దెలు...మొత్తం ఒక యాభై దాకా కొట్టాలుంటాయి. ఒక ఇంటిముందు వేరుశనగ కాయలను ఆరబోసి, కాళ్ళతో చాళ్ళుచేస్తే ఒక పెద్దాయన. మల్లమ్మ ఆచూకీకై అడిగాను ఆయన్ను.

టో...అరో...నీటిచుక్కలు పొడిగా రాలాయి. విషయం రాబట్టుకునేందుకు వృత్తిపరమైన జిమ్మిక్కులు శుష్క అభినయాలూ అక్కడ కూడా చేయాల్సి వచ్చినందుకు ఎందుకో నాకే సిగ్గు అనిపించింది. పల్లె జనాల అంతరంగాలకు అడ్డుకట్టలు పలుచనే! మల్లమ్మ మాటల్లోంచి స్వచ్ఛమైన అక్షరాలను ఆబగా ఏరుకోవడం ప్రారంభించాను.

పొలంలో పనిచేసుకుంటున్న తనను రాళ్ళగుట్టల మధ్యకు ఈడ్చుకు వెళ్ళి పశువులా ప్రవర్తించిన శంకరరెడ్డికి చట్టం వత్తాసుపలుకడం అమానుషమనిపించింది. ముఠా కక్షల్లో భాగంగా మహిళపలై పశుబలం ప్రయోగించడం ఒక ఎత్తుగడ. రోషాల

**కొట్టంలో నేలపై పడుకున్న మల్లమ్మ గభాలున లేచి ముఖం తుడుచుకుంటూ వాకిట్లోకి వచ్చింది. "చూడమ్మా...నేను పత్రికా విలేకరిని...నా పేరు చంద్రకాంత్... నిన్న స్టేషన్లో..." అంటూ పరిచయం చేసుకుంటుండగానే ఆమె కల్పించుకుంది....**

దూరంగా ఉన్న ఒక కొట్టంవైపు వేలు చూపి, మళ్ళీ తనపనిలో నిమగ్నమయ్యాడు. మల్లమ్మ విషయంలో జోక్యం చేసుకునేందుకు గ్రామస్థులు ఎవరూ సంసిద్ధంగా లేరని ఒకరిద్దరిని చూస్తే అర్థం అయింది. ఒక కొట్టం ముందు అరుగుపై కూర్చుని 'వక్కాకు' దంచుకుంటోంది ఒక వృద్ధురాలు. స్టేషన్లో మల్లమ్మ ప్రక్క కూర్చొని ఉండింది ఈ ముసలామేనని పోల్చుకున్నాను. ఆమె నావైపు తలెత్తి చూసింది.

"అమ్మా...మల్లక్కా ఈనెవరో వచ్చిండు సూడు..." అంటూ ఇంట్లోకి కేకేసింది. కొత్తమనుషులతో ముఖ్యంగా ఫ్యాంటు, షర్టు వేసుకున్న వారితో ఏం మాట్లాడితే ఏం బరువో అన్నట్లుగా చూస్తూ లోహపు రోలులో నుండి దంచిన వక్కాకు తీసి నోట్లో పెట్టుకుంటోంది ఆమె.

కొట్టంలో నేలపై పడుకున్న మల్లమ్మ గభాలున లేచి ముఖం తుడుచుకుంటూ వాకిట్లోకి వచ్చింది. "చూడమ్మా...నేను పత్రికా విలేకరిని...నా పేరు చంద్రకాంత్...నిన్న స్టేషన్లో..." అంటూ పరిచయం చేసుకుంటుండగానే ఆమె కల్పించుకుంది.

"నీకు దణ్ణం పెడతాసారు...ఆ నా బట్టలు నా మానం...పాణం సగం తీసింద్రు...మళ్ళా ఇప్పుడు పేపర్లకేసి ఈ రోంత పాణం తీయకు సారూ..." మల్లమ్మ కళ్ళల్లో నుంచి మిగిలిన ఒక

ను, పంతాలను పుట్టుకతోనే సంతరించుకునే మహిళలు ప్రతీకారానికో, ప్రాణత్యాగానికో సిద్ధపడటం జరుగుతుంది.

భర్త చనిపోయి, ఒక ముసలి తల్లి తప్ప ఏదిక్కూలేని మల్లమ్మపై శంకరరెడ్డి ఇదే ఆలోచనతో ఈ దురాగతానికి ఒడికట్టాడు. తెలుగుగంగ ఆయకట్టు కానున్న విలువైన భూమి కి మల్లమ్మ వారసత్వాన్ని శంకరరెడ్డి ఊహించుకోలేకున్నాడు. తరాల వారసత్వాన్ని తన 'రెడ్డిరికం'తో చెరిపి వేయడానికి పూనుకున్నాడు. ఇప్పటికే తన వశమైన వందలాది ఎకరాల భూమిలో మల్లమ్మ పొలం ఒకటి మాత్రమే! పూస గుచ్చినట్లుగా చెప్పింది మల్లమ్మ.

మల్లమ్మతో పాటు ఆ పొలం దగ్గరి కెళ్ళాను. మొలకలతో ఉన్న ఉల్లిపైరును ట్రాక్టరుతో దున్నారు. పైరు మొలకలు తలకిందులుగా మారిన ఆ దృశ్యం జరిగిన దౌర్జన్యాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. ప్రకృతికి స్త్రీ ప్రతీక కావచ్చు! ఐతే ప్రకృతికి కట్టుబాట్లు, ఆచారాల సంకెళ్ళు సిగ్గు బిడియాల దొంతరలు వేసేందుకు మాత్రం పరిసరాలు సాహసించలేదు ఇంకా!

ఆ విధ్యంస దృశ్యాన్ని నా కెమెరా తన దోసిట్లోకి తీసుకుని హృదయానికి హత్తుకుంది. మల్లమ్మపట్లా, పొలంపట్లా ఒకే దౌర్జన్యం! చట్టానికి కావాల్సిన సాక్ష్యం గురించి ఒక నేనేమాత్రం ఆలోచించలేదు!

## పాపం బాబు!



పెద్దమనిషిలా కళ్లద్దాలు పెట్టుకుని ముద్దులొలుకుతూ వున్న ఈ పసిబాలుడి వయసు రెండేళ్ళు. అమెరికాలోని బాల్టిమోర్‌కు చెందిన ఈ బాబు అసాధారణమైన జన్యు లోపాలతో బాధపడుతున్నాడు.

నరాలు, కండరాల జన్యు లోపాలవల్ల ఈ బాలుడు అన్నపానీయాలను మింగలేకపోతున్నాడు. లేచి కూర్చో లేడు. మాట్లాడలేడు. నడవలేడు.

అతడి ముఖం, నోరు చూడడానికి చక్కగా వున్నా వాటి లోపలి ఆకృతుల్లో ఏవో జన్యుపరమైన లోపాలున్నాయిట. బాబుకు ఊపిరిని సైతం వైద్యులు ఒక ట్యూబుద్వారా గొంతులోకి చేరుస్తున్నారు. అన్నపానీయాల్నికూడా ఆ ట్యూబుద్వారానే అతడి కడుపులోకి జారవిడవాల్సి వస్తోంది. ఈ బాలుడి తల్లిదండ్రులైన మైఖెల్, డేవిడ్‌లకు మరో ఇద్దరు పిల్లలున్నారు. వారికి ఏ లోపాలూ లేవు. "వాడూ మాలో ఒకడే. వింత జంతువేంకాదు" అంటారు ఆ తల్లిదండ్రులు బాధగా. ఈ బాలుడి ఆయుష్షు ఎన్నాళ్లన్నది కూడా డాక్టర్లు చెప్పలేకపోతున్నారు. "మా బాబు తప్పకుండా మాలా జీవిస్తాడు" అన్న ఆశతో ఎదురు చూస్తున్నారు ఆ తల్లిదండ్రులు.

-డి. లౌకిక్


## తెల్లమచ్చలు

అనేక సంవత్సరముల నిరంతర పరిశ్రమ, పరిశోధన తరువాత తెల్లమచ్చల చికిత్సలో విజయమును పొందియున్నాము. మా చికిత్స ఎంతో ప్రభావకరమైనది. త్వరితముగా పని చేయునది. అంటే చికిత్స ప్రారంభించిన వెంటనే మచ్చ యొక్క రంగు మారుటకు మరియు మచ్చలు ఏర్పడుటకు గల శరీర అంతర్గత వికారములు దూరము చేస్తూ మచ్చలను నివారిస్తూ, శాశ్వతముగా సహజ చర్మపు రంగులోనికి మారుస్తుంది. ఇప్పుడు ప్రచారము నిమిత్తము 'మొదట పరీక్షించి చూడండి' అను స్కీమును అనుసరించి 7 రోజుల మందు ఉచితముగా ఇవ్వబడుతున్నది. మొదట మందుల ప్రభావమును పరీక్షించి సంతృప్తులైన తరువాత చికిత్స తీసుకొనగలరు. నిరాశ పొందిన రోగులు, ఇతరుల వద్ద చికిత్స పొందుతున్న రోగులు కూడా ఈ అవకాశమును తప్పక ఉపయోగించుకోగలరు. రోగి యొక్క వయస్సు, మచ్చ గల స్థానము మరియు మచ్చలు ఎన్ని రోజుల నుండి ఉన్నది పూర్తిగా తెలియజేయండి.

## గుప్తరోగములకు ఉచిత మందు

ప్రాచీన ఆయుర్వేద గ్రంథ విజ్ఞానాన్ని మథించి గడిచిన అనేక సంవత్సరముల పరిశోధన తరువాత మాచే తయారుచేయబడిన పరీక్షితమైన మందుల ద్వారా గుప్తరోగముల చికిత్సలో పూర్తి విజయమును పొందియున్నాము. ఈ మందుల ద్వారా స్వప్నదోషము, మూత్రము ద్వారా వీర్యము పోవుట, స్పెరన్‌టోరియా, శీఘ్రస్ఖలనము, నపుంసకత్వము, అంగబలహీనతలు మొదలగునవి పూర్తిగా తగ్గిపోవును. శరీరములో నూతన ఉత్సాహమును అనుభవించగలరు. రతి సామర్థ్యము పెరుగును. పురుష మందులను పరీక్షించి నమ్మకమును పొందగలరని ప్రచారము నిమిత్తము 7 రోజుల మందును ఉచితముగా ఇస్తున్నాము. రోగులు ఫలితమును చూసి, సంతృప్తులైన తరువాత పూర్తి చికిత్స తీసుకొనగలరు. నిరాశ పొందిన రోగులు ఒక్కసారి మందు వాడి చూడండి. రోగి వయస్సు, సమస్యలు పూర్తిగా నిస్సంకోచముగా వ్రాయగలరు. పూర్తి చికిత్స ఒకేసారి తీసుకోవాలని అనుకునేవారు కూడా వ్రాయవచ్చును.

## తెల్లవెంట్రుకలు, వెంట్రుకలు రాలుటను అరికట్టు చికిత్స

ఏ సమయములోనైనా ఏ కారణము వల్లనైనా తల వెంట్రుకలు రాలుట, తెల్లబడుట జరిగినచో చింతించవద్దు. ప్రాచీన ఆయుర్వేద గ్రంథములలోని పరీక్షితమై నమూనాలు ఆధారముగా తయారుచేయబడిన మందుల ద్వారా తల వెంట్రుకలు రాలుట, తెల్లబడుట పూర్తిగా తగ్గిపోవును. క్రొత్త వెంట్రుకలు నల్లగా, దట్టముగా పెరుగును. మెదడును చల్లగా నుంచును. జ్ఞాపశక్తిని వృద్ధి చేయును. వయస్సు, తెల్లవెంట్రుకలు లేదా వెంట్రుకలు రాలుట ఎంతకాలము నుంచి ఉన్నది, స్త్రీ లేదా పురుషులా వివరముగా తెలుపగలరు. చికిత్స కొరకు వ్రాయగలరు. ధర రూ. 120/- స్పెషల్ కోర్సు రూ. 210/-.

**SHYAM AYURVED BHAVAN MV-98**
**POST KATRISARAI (GAYA) 805 105**